క్లుప్తంగా

కూరెళ్లకు సన్మానం

రామన్నపేట : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్రం ప్రొఫెసర్ బ్రహ్మానందం సన్మానించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గాదె వినోభరెడ్డి, కూరెళ్ల గ్రంథాలయ చైర్మన్ కూరెళ్ల నర్సింహాచారి, గ్రంథపాలకుడు తాటిపాముల స్వామి, అశోక్ ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్: చౌటుప్పల్ ఆర్డీఓగా వెల్మ శేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు యాదాద్రి భూసేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన ఆయన బదిలీపై చౌటుప్పల్‌కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన జగన్నాథరావు కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. నూతన ఆర్డీఓకు డీఏఓలు మందడి ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌కుమార్, తహసీల్దార్లు హరికృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, లాల్‌బహదూర్, డిప్యూటీ తహసీల్దార్లు నాగేశ్వర్‌రావు, రాజేష్‌కుమార్, శేఖర్, సోమేష్, ఆర్‌ఐలు బానాల రాంరెడ్డి, సుధాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్‌లు సురేంద్రశర్మ, మాధురి, జానయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

హామీలు అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజా ఉద్యమాల నిర్వహణకు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో పిల్లపల్లి ముత్యాలు, లింగారెడ్డి, గూడూరు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, మధు, బుచ్చిరెడ్డి, పత్తి భిక్షపతి, గంగారెడ్డి, బాత్క భిక్షపతి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పోచంపల్లి చేనేత కార్మిక చీరల ఉత్పత్తిదారుల సంఘం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాపోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పాలాది యాదగిరి, ప్రధానకార్యదర్శిగా ఏలే పాండు, సహాయ కార్యదర్శిగా ఆడెపు ఆంజనేయులు, కోశాధికారిగా కుడికాల బలరాం, సలహాదారుడిగా భోగ రమేష్, కార్యవర్గ సభ్యులుగా చింతకింది దామోదర్, అంకం సాయి, సకినాల నాగయ్య, మేకల రామకృష్ణ, రేగోటి శ్రీనివాస్, నక్క రాంచంద్రం, కడవేరు రామేశ్వర్, పెంట నవీన్, గోశిక రవి, వనం శ్రీనాథ్, చిందం నాగేశ్వర్, వేముల నర్సింహ ఎన్నికయ్యారు. అనంతరం చేనేత నాయకులు తడక వెంకటేశం, తడక రమేష్, అంకం మురళి ఆధ్వర్యంలో నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేశారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్, గాదరి కిశోర్ కుమార్‌లు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్, జిల్లా నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పవన్, శ్రీను, సమ్మయ్య, సుంకిశాల అనిల్, పరశురాములు పాల్గొన్నారు.

పార్క్ స్థలాన్ని కాపాడాలి

చౌటుప్పల్ : పట్టణంలోని గాంధీపార్క్ స్థలాన్ని కాపాడాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, శివాజీ యూత్ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్‌రెడ్డి కోరారు. సోమవారం స్థానిక గాంధీపార్క్ స్థలంలో నిర్మాణం చేస్తున్న మురుగుకాలువను వారు పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేష్, కాసుల వెంకటేశం, పాండు, రాజేందర్, సందగళ్ల సతీష్, వెంకటేష్, రఘు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మ నాగారం పరిధిలోని దామెర, చింతలగూడెం, దేవలమ్మనాగారం గ్రామాల్లో హెచ్‌ఎండీఏ, ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎంపీటీసీ సుర్గు రాజమ్మ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుధారెడ్డి, శ్రీనివాస్, ఎం.నర్సింహ, మనోహర్, యాదిరెడ్డి, జంగయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకబావితండా, తుంబాయితండా, కడిలబావితండాల్లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం ఎంపీపీ గుత్త ఉమాదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్త ప్రేంచందర్‌రెడ్డి, ఎంపీటీ నర్సింహా రావు, ఏతు దానయ్య, ఏపూరి సతీష్, గోవర్ధన్, గోపాల్, బాలు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం : గురుకుల విద్యాలయాల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సర్వేల్ గురుకుల విద్యాలయం, కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎదుట ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామారావు, గీత, రజిత, స్వాతి, కవిత, శ్రీనివాస్, శ్రీరాములు, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు డుమ్మా

- క్షేత్రస్థాయి సిబ్బంది హాజరు
- వెళ్లిపోవాలని అదనపు కలెక్టర్ ఆగ్రహం
- తక్షణమే విధుల్లో చేరిన పలువురు జిల్లా అధికారులు



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, వీరారెడ్డి

భువనగిరిటౌన్ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పలువురు జిల్లా అధికారులు గైర్హాజరయ్యారు. వారిస్థానంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు, ఇతర సిబ్బంది హాజరు కావడంతో అదనపు కలెక్టర్(రెవెన్యూ) భాస్కర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులే హాజరుకావాలని, వెళ్లి మీ పనులు మీరు చూసుకోవాలని ఆదేశించడంతో వారంతా వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న పలువురు అధికారులు హుటాహుటిన ప్రజావాణికి హాజరయ్యారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారని జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని వారిని హెచ్చరించారు.

34 వినతులు

ప్రజావాణికి వివిధ సమస్యలపై 34 వినతులు వచ్చాయి. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి వినతులను స్వీకరించారు. వాటిని పరిశీలించి సంబంధిత విభాగాలకు పంపారు. సదరం స్లాట్ బుకింగ్ కావడం లేదని ప్రజావాణికి వచ్చిన వారికి వచ్చే నెల మొదటి ప్రాధాన్యం కల్పించాలని డీఆర్‌డీఓను ఆదేశించారు. వినతుల్లో అత్యధికంగా రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి ఉన్నట్లు తెలిపారు.

అర్జీల్లో కొన్ని..

- ఆర్టీసీ బస్టాండ్ వద్ద డ్రెయినేజీని తొలగించాలని మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు.
- తమ భూమి బస్వాపూర్ రిజర్వాయర్‌లో పోతుందని, అది తట్టుకోలేక తన భర్త రావుల రాజు గుండెపోటుతో మరణించాడని, ఇప్పటి వరకు ఇవ్వలేదని రాజు భార్య రావుల అర్చన విన్నవించారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని వేడుకున్నారు.
- తెలంగాణలో ఖాళీగా ఉన్న ఆర్ట్స్, మ్యూజిక్ ఉపాధ్యాయ పోస్టుల వివరాలు ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ఆర్ట్స్, మ్యూజిక్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.
- ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓగా విధులు నిర్వహించిన సమయంలో తనకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ మంజూరైనా ఇవ్వడం లేదంటూ వేములకొండ పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న గుర్రం స్వామి వినతిపత్రం అందజేశారు.
- ఎయిమ్స్‌లో శానిటేషన్, సెక్యూరిటీ గార్డు ఉద్యోగాల్లో స్థానికులకు అవకాశం కల్పించాలని సామాజిక కార్యకర్త పంజాల సురేష్‌గౌడ్ విన్నవించారు. ఎయిమ్స్ నిర్మాణం కోసం స్థానికులు 200 ఎకరాల భూమి ఇచ్చారని, స్థానికులను కాదని ఇతర ప్రాంతాల వారిని ప్రాధాన్యం ఇస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతే కాకుండా వారి వద్ద రూ. 3లక్షల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక నిరుద్యోగులు చాలా మంది హైదరాబాద్‌కు వెళ్లి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని, ఎయిమ్స్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

సదరం స్లాట్ బుకింగ్ కావడం లేదని దివ్యాంగుల వినతి

వివిధ కారణాల వల్ల సదరం స్లాట్ బుకింగ్ కావడం లేదని, మూడు నెలలుగా మీ సేవ కేంద్రాలకు తిరుగుతున్నామని భువనగిరి మండలం అనాజిపురం గ్రామానికి చెందిన పల్లెపాటి అక్షయ్య, ఎడ్ల ప్రవీణ్, కొంగరి ఉదయ్‌కిరణ్, పల్లెపాటి వెంకటయ్యతో పాటు మరికొందరు దివ్యాంగులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నేరుగా సదరం క్యాంపునకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని వేడుకున్నారు.

మీటింగ్ హాల్‌లో గడియా

కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించే సమావేశ మందిరంలో గడియారం ఏర్పాటు చేశారు. నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనప్పటి నుంచి గడియారం లేకపోవడంతో సమయం తెలియక సందర్శకులకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో సమావేశ మందిరంలో గడియారం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్ల పవన్‌కుమార్ అన్నారు. బీజేపీ జాతీయ పరిక్రమ యాత్రకు అనుసంధానంగా భువనగిరి పట్టణంలో రైతుకు సంబంధించిన ట్రాక్టర్, నాగలి, ఆవుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పంట తోటలకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను పల్లె పల్లెకు వెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్నం శ్రీను, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్,యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు కోటి రమేష్, నాయకులు నాయకులు రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో కలిసి ట్రాక్టర్, గోవుకు పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 25న భువనగిరిలో హిందూవాహిని ఆధ్వర్యంలో ప్రతిష్ఠించనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం పట్టణ కేంద్రంలో వీహెచ్‌పీ, శివాజీ సేన సంయుక్త ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత హిందువాహిని ప్రచార కన్వీనర్ గీస ఆనంద్, భాను, ఊదరి రామరాజు, రావుల మహేశ్, ముల్కల సాయిగణేశ్, పోచంపల్లి వీహెచ్‌పీ నాయకులు ఎలగందుల నర్సింహ, బల్ల దుర్వాసులు, శివాజీ యూత్ సభ్యులు ప్రభాకర్, సీత స్వామి, భేతి నిఖిల్, బుగ్గ శివాజీ, పున్న సాయికిరణ్, బీజేపీ నాయకులు రచ్చ చంద్రశేఖర్, శ్రవన్, శ్రీకాంత్, సిద్దూ, ప్రవీణ్, అనిల్‌కుమార్, వంగూరి కుమార్, నరేందర్, ఉమాకాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

తుర్కపల్లి: జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాల ఎక్కడికి తరలిపోలేదని దానిపై బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ఆరోపణ చేయడం తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మెడికల్ కాలేజీ కోసం స్థల పరిశీలన జరుగుతుందన్నారు. మంజూరైన మెడికల్ కాలేజ్ కోసం ప్రభుత్వం సిబ్బందిని కూడా కేటాయించిదన్నారు. మెడికల్ కాలేజీ కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు ధానవత్ భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ సోమోళ్ల వెంకటేశం, రమేశ్, జగదీశ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మార్కండేయ స్వామి జయంతి



మోత్కూరు : మార్కండేయ స్వామి చిత్రపటానికి పూజలు చేస్తున్న భక్తులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం, రాజాపేట, బేగంపేట, బొందుగుల తదితర గ్రామాల్లో శ్రీ భక్తమార్కండేయ స్వామి జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, పద్మశాలీ జెండ ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆడెపు శ్రీశైలం, లక్ష్మీనారాయణ, భోగ హరినాథ్, గణేష్, సంతోష్, గోపాల్, ఆంజనేయులు, కమలాకర్, శేఖర్, ఉపేందర్, శ్రీను, చిరంజీవులు, శ్రీశైలం పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరులోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం మార్కండేయ స్వామి జయంతి వేడుకలను పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు పోచం భిక్షపతి, పాశికంటి లక్ష్మీనర్సయ్య, రాములు, పోచం కన్నయ్య, మంచె గోవర్ధన్, నల్ల యాదగిరి, గుండు ప్రసాద్, వెంకన్న, చంద్రయ్య, చంద్రమౌళి, రవీందర్, కృష్ణయ్య, పూజారి మహేశ్వరం నాగరాజు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య, నాయకులు చిందం ప్రకాష్, కస్తూరి మధు, దుడుక సత్యం, దోర్నం గోపాల్‌రమేష్, వల్లం యాదగిరి, పెంటయ్య, శ్రీహరి, నర్సింహ, రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

వలిగొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచిందని కరీంనగర్ జిల్లా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, చలో నల్లగొండ ప్రోగ్రాం భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుంకే రవిశంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చే ప్రయత్నం చేసి తెలంగాణ చరిత్రను అవమాన పరుస్తున్నారన్నారు. సభకు ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి, కీసర సతి రెడ్డి, డేగల పాండు, మామిళ్ళ రత్నయ్య, పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించడాన్ని నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, కోరె భిక్షపతి, ఎంపీటీసీ యాస కవిత, నాయకులు కోరె వెంకన్న, సోలిపురం అరుణ, నాతి రాజు, బూడిద శేఖర్, నాతి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: కృష్ణా జలాలను కేఆర్‌ఎంబీకు అప్పగించవద్దని డిమాండ్ చేస్తూ నల్లగొండలో బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే జంగ్ సైరన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



యాదగిరిగుట్ట : అభివాదం చేస్తున్న వివిధ కార్మిక, రాజకీయ పార్టీల నాయకులు



భువనగిరిరూరల్ : కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట : ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పలువురు నాయకులు కోరారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, రైతు సంఘం నాయకులు, కార్మిక సంఘం నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ, ఎఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్ధన్, గోరేటి రాములు, ఎం.డీ ఇమ్రాన్, గుండు నర్సింహ, నూకల భాస్కర్‌రెడ్డి, మచ్చ నర్సింహులు, ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, కొంగరి సాయిరాం, చిత్తర్ల శ్రీను, సామల శోభన్‌బాబు, పెంటయ్య, తోట రాములు, చందు నాయక్, సత్తిబాబు పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రైస్ మిల్లుల వద్ద, ట్రాన్స్‌పోర్టు అడ్డాల వద్ద సమ్మె కర పత్రాలను పంపిణీ చేసి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీల ఆధ్వర్యంలో గ్రామీణ బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొక్కొండ లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తోటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాతయ్య, నర్సింహులు, రాజు, సంతోష్, శ్రీజీవాస్, శ్రీశైలం, హుస్సేన్ బాబు, భరత్, నరేశ్, నాగరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రాదారపు మల్లేశం, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గోవర్ధన్, చెరుకు మల్లేశం గౌడ్, తుమ్మల సత్యనారాయణ, గుసమోని స్వామి, రేసు యాదిరెడ్డి, భారతమ్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఈ నెల 16 చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. సోమవారం పంచాయతీ కార్మికులతో కలిసి సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దెంకి యాదగిరి,తుడం మైసయ్య, సాయిలు, బాలయ్య, సత్తయ్య, బాల్‌రాజ్, యాదగిరి, ఎల్లయ్య, నర్సమ్మ, లక్ష్మి, పోచమ్మ, ఎల్లమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించాలి

భువనగిరి రూరల్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనాజీపురం గ్రామంలో గ్రామీణ బంద్ సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఏదునూరి మల్లేశం, బొల్లెపల్లి కిషన్, బొల్లెపల్లి కుమార్, ఏదునూరి ప్రేమలత, వెంకటేశ్, వెంకటేష్, ముచ్చపతి బాలయ్య, కష్ణ, పరమేష్, పిట్టల వెంకటేశం, ఎండీ.అఫ్జల్, మైలారం శివ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్లాస్టిక్ వాడొద్దని ప్రచారం

రాజాపేట : మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు సోమవారం ప్లాసిక్ వాడొద్దని ప్రచారం నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా ప్రధాన వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెల్టు షాపులను అరికట్టాలని వినతి

భువనగిరి రూరల్ : బెల్టు షాపులను అరికట్టాలని కోరుతూ తహసీల్దార్, ఎక్సైజ్, పోలీసు అధికారులకు సోమవారం బస్వాపురం గ్రామ యువకులు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిక్కుల వెంకటేశం, కస్తూరి పాండు, మచ్చ తిరుపతి, రాసాల నర్సింహ, మాటూరి అనీల్‌కుమార్, దూసరి మహేష్, అన్నంపట్ల బాలస్వామి, కడారి చందు, మచ్చ జహంగీర్, చిక్క కిరణ్, కస్తూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవులు సంఘటితంగా ఉండాలి

చౌటుప్పల్ : యాదవులు సంఘటితంగా ముందుకు సాగాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ తెలిపారు. పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుండెబోయిన అయోధ్య, ఎం.దుర్గయ్య, చిలుకల శ్రీనివాస్, వెంకటేష్, నల్ల పర్వతాలు, ఏసు, నర్సింహ, సతీష్, పర్వతాలు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ కో కన్వీనర్ సిరికొండ భవ్య, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కొండాపురం నవీన్ కుమార్, నాగేల్లి శివ, చేగోరి వేణు, లోడి మహేష్, పచ్చిమట్ల శివమణి, సాయి, తేజ, నాగ శేషు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

బొమ్మలరామారం : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్యా రాజు నాయక్ అన్నారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడంపై నిరసన తెలుపుతూ సోమవారం మండల కేంద్రంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు గణేష్, రాజశేఖర్, భరత్, జశ్వంత్, రాజేష్ పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు

మోత్కూరు : బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్‌ను తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ అధ్యక్షుడు పోచం సోమయ్య, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకన్న, గుంటి సతీష్, గూడె మధుసూదన్, హన్మంతు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మోత్కూరు : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఏఎస్ఐ ప్రభాకర్‌రాయుడు అన్నారు.సోమవారం మున్సిపల్ కేంద్రంలోని చెరువుకట్ట చౌరస్తాలో ప్రయాణికులకు, వాహనదారులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్టేజీ నిర్మాణానికి విరాళం

ఆలేరురూరల్ : ఆలేరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి జనగాం సుశీలమ్మ, నరసింహారెడ్డి జ్ఞాపకార్థం టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి సోమవారం లక్ష యాభై వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లావణ్యవెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అజయ్, జహంగీర్ , విక్రమ్, క్రాంతి, దశరథ, ఉపాధ్యాయులు, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ పాలనలో దేశం సుభిక్షం



మోత్కూరు : మహిళలకు కేంద్ర పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు

మోత్కూరు : మోదీ పాలనలో దేశం ఎంతో సుభిక్షంగా ఉందని బీజేపీ స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుమ్మల మురళీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని పనకబండ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో.. ఘర్ చలో అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాదారపు మల్లేషం, బీజేపీ జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్‌రెడ్డి, నల్లబోగుల వెంకన్న, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గాదె మధుసూదన్ యాదవ్, జయరాములు, సూదగాని శోభ, మార్గం సుజాత, పోలెపల్లి పాండు, నర్సమ్మ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బూర్జుబావిలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, రుద్రయ్య, వివాకర్‌రెడ్డి, యాదగిరి, ఎల్లయ్య, శ్రీశైలం, నరేష్, శ్రీకాంత్, కార్తీక్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

వలిగొండ : కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కేంద్ర, రాష్ట్ర పార్టీ శాఖల పిలుపుమేరకు మండల కేంద్రంలో గావ్ చలో.. ఘర్ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బందారపు లింగస్వామి, దంతూరి సతయ్య, శీలోజు శ్రీరాములు ,రాచకొండ కృష్ణ, బంధారపు రాములు ,బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్ ,దయ్యాల వెంకటేష్ ,రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఏర్రబోలు జంగయ్య,పిట్టల రాజు , నాగరాజు పాల్గొన్నారు.

వేరు శనగ సాగుపై అవగాహన

భువనగిరి రూరల్ : మండలంలోని రామకృష్ణపురం గ్రామంలో యాసంగి వేరు శనగ సాగుపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త కె.మమత, రైతులు పాల్గొన్నారు.

గ్రూప్-4 ఫలితాలలో మోత్కూరు వాసికి 20వ ర్యాంక్



సాయికృష్ణారెడ్డి

మోత్కూరు : ఇటీవల విడుదలైన గ్రూప్ -4 ఫలితాలలో మోత్కూరు పట్టణానికి చెందిన గుర్రం మోహన్‌రెడ్డి కుమారుడు గుర్రం సాయి కృష్ణారెడ్డి 210 మార్కులతో రాష్ట్రస్థాయిలో 20వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. గ్రూప్ -4 ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతంగానే ప్రిపేర్ అయ్యానని గ్రూప్-1 సాధించడమే లక్ష్యంగా చదువుతున్నానని ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు.

డీవీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : విద్యారంగ అభివృద్ధికి డీవీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ బాలుర గురుకులంలో సోమవారం డీవీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జయంత్‌కుమార్, సౌజన్య, ప్రిన్సిపల్ బాలకృష్ణ, కో-ఆర్డినేటర్లు కృష్ణవేణి, రామకృష్ణ, అక్బర్, మాజిద్, మజీద్‌ఖాన్, డీవీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలని వినతి

భువనగిరిటౌన్ : హాస్టల్ విద్యార్థినుల ఆత్మహత్యలకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీఈఓ నారాయణరెడ్డిలకు సోమవారం వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కో కన్వినర్లు సిహెచ్ యాదగిరి, డి. భిక్షపతి, బి.నాగార్జున, ఎం.లింగస్వామి, పి.మహేష్, పి.సంధ్యారాణి, ఎస్.స్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



స్వామి వారి దోలారోహణం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భోగ వంశస్తుల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారిని గుర్రపు బగ్గిపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకుని స్వామి వారి డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, వెంకటేశం, తడకరమేశ్, నర్సింహా, మురళి, భానుమతి విష్ణు, శ్రీశైలం, రమేశ్ పాల్గొన్నారు.

ఎంపీ ఓట్ల కోసమే బీఆర్‌ఎస్ డ్రామాలు

చౌటుప్పల్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే నీళ్ల పేరిట బీఆర్‌ఎస్ పార్టీ కొత్త డ్రామాలు ఆడుతుందని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్ని నాటకాలు ఆడినా ఎంపీ ఎన్నికల్లో ప్రజలు చీదరించడం తప్పదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను సర్వనాశనం చేశారన్నారు. నల్లగొండ సభకు వచ్చే బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇక్కడి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

భువనగిరి రూరల్ : మడలంలోని పెంచకల్‌పహడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కాశీవిశ్వేశ్వర ఆలయానికి పీఆర్ ఫౌండేషన్ అధినేత పీవీ శ్యాం సుందర్‌రావు ప్రకటించిన రూ.40 వేల విరా ళాన్ని సోమవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు అందజేశారు. ముత్తిరెడ్డిగూడెంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ ముదిరాజ్, దేవేందర్, సిలివేరు ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, సిలివేరు మహేష్, నర్సింహ, గోపె నర్సింహా , వెంకర్ల రవి, మహేష్, రాజశేఖర్, వినయ్, మధు, శివ, రవీందర్, వెంకటేష్, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.